వాజేడు : అధికారులకు సూచనలిస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్రీజ

మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలి

■ అడిషనల్ కలెక్టర్ శ్రీజ ■ యూనిఫాం కుట్టు పనుల పరిశీలన

వాజేడు/వెంకటాపురం (నూగూరు) : మే 18 : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆదేశించారు. వాజేడు మండలంలోని మురుమురుకాలనీ, వెంకటాపురం (నూగూరు) మండలంలోని నూగూరు, ఉప్పేడు వీరాపురం అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మరమ్మతు పనుల కోసం నిధులు మంజూరై పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను అడిషనల్ కలెక్టర్ శనివారం పరిశీలించారు. అవసరమైన మేరకు పనులు త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అలాగే వాజేడు మండలం కొప్పుసూరు, వెంకటాపురం (నూగూరు) మండలం బర్లగూడెం గ్రామాల్లో విద్యార్థుల యూనిఫాం కుట్టు పనులను పరిశీలించారు. పాఠశాలలు పునఃప్రారంభయ్యేలోగా దుస్తులు కుట్టి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎంఈవో తేజావత్ వెంకటేశ్వర్లు, హెచ్ఎం కొట్టెం సునీత, ఎంపీవో శ్రీకాంత్ నాయుడు, ఏపీఏం లక్ష్మీదుర, వెంకటాపురం (నూగూరు) ఎంఈఓ వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ రాజేస్, ఎంపీవో హనుమంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సివిల్ సప్లయ్ డీఎం

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

ధాన్యాన్ని పరిశీలిస్తున్న సివిల్ సప్లయ్ మేనేజర్

ములుగు, మే18(నమస్తే తెలంగాణ) : ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నది. శనివారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో వడ్ల కొనుగోలు, అకాల వర్షాలతో తడిసిన ధాన్యం, రైతుల పరిస్థితులపై వెలువడిన కథనాలకు మంత్రి సీతక్క, కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ మహేందర్‌జీలు స్పందించారు. తడిసిన వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మంత్రి సీతక్క ప్రకటన విడుదల చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతుల ఇబ్బందులను పరిశీలించాలని సివిల్ సప్లయ్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను కొనుగోలు కేంద్రం నిర్వాహకుల వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేస్తూ రైతులకు ధాన్యం తడువకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. అదనపు కలెక్టర్ మహేందర్‌జీ నల్ల గొండ నుంచి మిల్లర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. తడిసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ఆదేశించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లయ్ మేనేజర్ రాంపతి జిల్లాలోని 15 కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల్లో తూకం వేసి తడిసిన బస్తాలను రైస్ మిల్లులకు తరలించారు. ఇంత వరకు కాంటా కాని కేంద్రాల్లో కాంటాలు ప్రారంభించారు.

మేడివాగు వద్ద జాతీయ రహదారిపై వరుసగా ఆగి ఉన్న ఇసుక లారీలు

ఇష్టానుసారంగా లారీల పార్కింగ్

ఇబ్బంది పడుతున్న వాహనదారులు ■ పట్టించుకోని అధికారులు

ములుగురూరల్, మే 18 : ములుగు జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలించే లారీల డ్రైవర్లు జాతీయ రహదారిపై లారీలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తున్నారు. శనివారం ఇంచర్ల, జంగాపల్లి, ములుగు, జాకారం, మల్లంపల్లి, మహ్మద్‌గౌస్‌పల్లి గ్రామాల సమీపంలో హైవేపై వందలాదిగా లారీలను పార్కింగ్ చేయడంతో ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు పార్కింగ్ చేసిన లారీలు రాత్రి హనుమకొండ వైపు వెళ్లగా రోడ్డు వెంట ప్రయాణం సాగించే వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో రోడ్డు వెంట పార్కింగ్ చేసిన లారీలను ఢీకొని మృత్యువాత పడిన ఘటనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ట్రాఫిక్ రూల్స్ పేరుతో సాధారణ వాహనదారులకు జరిమానా విధించే అధికారులు లారీ డ్రైవర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ప్రముఖ బుక్ పబ్లికేషన్‌లో పని చేయుటకు లేడీ టీచర్ ట్రైనర్స్ (3) కావలెను. డిగ్రీ, ప్రీ ప్రైమరీ/ప్రైమరీ భోధన అనుభవం, జర్నీ ఇష్టం ఉండాలి. కమ్యూనికేషన్ స్కిల్స్. M. 7382733795, Wgl.
NTW-00

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556
9182777557 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

ఇద్దరిపై కేసు నమోదు

భూపాలపల్లి రూరల్, మే 18 : పోలీసులతో దురుసుగా ప్రవర్తించి విధులకు అటంకం కలిగించిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దాసరి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లిలోని మంజూర్‌నగర్ చెందిన గుత్తికొండ గౌతమి (28) తన భర్త రాము, మరిది మహేశ్, అత్త లక్ష్మి, మామ సంపత్ తనను శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నారని పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. గౌతమి భర్త రాముని తీసుకురమ్మని కానిస్టేబుల్ రాజును పంపిం చారు. రాజు విధులకు అటంకపరిచిన రాము, మహేశ్‌లపై 353 ఐపీసీ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా పోలీసుల, ప్రభుత్వ అధికారుల విధులకు అటంకం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

2,47,970 ఎకరాలు..!

భూపాలపల్లి జిల్లాలో సిద్ధమైన వానకాలం యాక్షన్ ప్లాన్

- గతం కంటే 4,777 ఎకరాలు అధికం
- ఈ సారి తగ్గనున్న వరి సాగు
- పెరగనున్న పత్తి, మిర్చి విస్తీర్ణం
- చివరి దశకు యాసంగి వరి కోతలు

జయశంకర్ భూపాలపల్లి, మే 18 (నమస్తే తెలంగాణ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో యాసంగి వరి కోతలు చివరి దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలో వ్యవసాయ అధికారులు వానకాలం యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేశారు. గతేడాది జిల్లాలో 2,43,193 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఈ సారి 2,47,970 ఎకరాల్లో సాగు లక్ష్యాన్ని నిర్ణయించగా వరి పంట విస్తీర్ణం తగ్గనుందని, పత్తి, మిర్చి సాగు పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. గతేడాది కంటే అదనంగా 4,777 ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ శాఖ అంచనాలను తయారు చేసింది.

1.05 లక్షల ఎకరాల్లో వరి..

ఈ వానకాలంలో జిల్లాలో 1,05,000 ఎకరాల్లో వరి పంట సాగవుతుందని అధికారులు అంచనా వేశారు. అలాగే 250 ఎకరాల్లో మక్కజొన్న, 250 ఎకరాల్లో పెసర, 20 ఎకరాల్లో మినుములు, 50 ఎకరాల్లో వేరుశనగ, 50 ఎకరాల్లో కందులు, 1,01, 500 ఎకరాల్లో పత్తి, 25,800 ఎకరాల్లో మిర్చి, 50 ఎకరాల్లో వేరు శనగ, 6,500 ఎకరాల్లో ఆయిల్‌పాం, 8,550 ఎకరాల్లో ఇతర పంటలు పండించనున్నట్లు ప్రణాళికలు సిద్ధం చేశారు.

2,29,470 క్వింటాళ్ల విత్తనాలు

జిల్లాలో 2,47,970 ఎకరాల్లో ఆయా పంటలు సాగవుతాయన్న ప్రణాళికకు అనుగుణంగా 2,29,470 క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయని అంచనా వేశారు. ఇందులో రైతుల వద్ద 10,556 క్వింటాళ్ల విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, మరో 2,18,913 క్వింటాళ్ల విత్తనాలను అందుబాటులో ఉంచాలని ప్రణాళిక సిద్ధం చేశారు.

ఎరువులపై దృష్టి

వానకాలం సీజన్‌కు అవసరమయ్యే ఎరువుల సేకరణపై అధికారులు దృష్టి సారించారు. జిల్లాలో 36, 203.50 మెట్రిక్ టన్నుల యూరియా, డీఏపీ 11,5 11.60, కాంప్లెక్స్ ఎరువులు 11,511.60, పొటాష్ 6,444.45 మెట్రిక్ టన్నులు అవసరమవుతాయని అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. జిల్లాలో యూరియా 11,850 మెట్రిక్ టన్నులు, డీఏపీ 1,026, కాంప్లెక్స్ 1,894, పొటాష్ 180 మె.ట అందుబాటులోఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

నేడు రొయ్యూరులో లక్ష్మీ దేవర కల్యాణం

ఏటూరునాగారం, మే 18 : మండలంలోని రొయ్యూరులో ఆదివారం లక్ష్మీ దేవర కల్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఇదే గ్రామానికి చెందిన పూజరి ఈశ్వరయ్య పూర్వీకులు అనాదిగా ఈ ఆచారాన్ని కొనసాగిస్తున్నారు. ఏటా కల్యాణానికి అవసరమైన పుస్తెలు, మట్టెలు, తలంబ్రాలు అందిస్తున్నారు. లక్ష్మీ దేవర గుడి, ప్రతిమలకు పెయింటింగ్ సొంత ఖర్చులతో వేయించారు. యువతను ప్రోత్సహించడంలో భాగంగా వంద మందికి టీ షర్టులు అందజేశారు. ఈశ్వరయ్య సతీమణి పుష్పావతి జ్ఞాపకార్థం ఆదివారం అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. కల్యాణం, బోనాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆవుల లక్ష్మీనారాయణ, పెద్ది కృష్ణ, బాలకృష్ణ, గంగరాజు పేర్కొన్నారు.

భూపాలపల్లి జిల్లాలో 16.9 మి.మీ వర్షపాతం

భూపాలపల్లి రూరల్, మే 18 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శనివారం ఉదయం 8.30 గంటల వరకు 16.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని భూపాలపల్లి మండలంలో 38.2 మిల్లీ మీటర్లు, గణపురంలో 36.5, కాటారంలో 28, మల్హర్‌లో 26.4, మహాముత్తారంలో 12.6, రేగొండ లో 11.6, చిట్యాలలో 9.4, మొగుళ్లపల్లిలో 7.4, టేకుమట్లలో 6.8, పలిమెలలో 4.8, మహాదేవ్‌పూర్ మండలంలో 4.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వారు వివరించారు.

బీఫార్మసీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి రూరల్, మే 18 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఎస్సీ విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో 1, 5వ తరగతుల్లో ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి డీ సునీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాటారంలోని ఆదర్శ, వివేకానంద, సువిద్య హై స్కూల్స్ (ఇంగ్లిష్ మీడియం – డే, రెసిడెన్షియల్), భూపాలపల్లి సెయింట్ పీటర్ హై స్కూల్ (డే స్కాలర్)ను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌గా గుర్తించినట్లు తెలిపారు. వీటిలో 1వ తరగతిలో 41, 5వ తరగతిలో 43 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు జూన్ 7లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9908843340 నంబర్‌లో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని ఎస్సీ విద్యార్థులు వినియోగించుకోవాలని సునీత కోరారు.

రిజిస్టర్లను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

ప్రసవాలు ప్రభుత్వ వైద్యశాలల్లో జరిగేలా చర్యలు

■ ములుగు డీఎంహెచ్‌వో అప్పయ్య ■ పీహెచ్‌సీల తనిఖీ

మంగపేట, మే 18 : ప్రసవాలు పూర్తిగా ప్రభుత్వ వైద్యశాలల్లో జరిగేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో అప్పయ్య సూచించారు. మండలంలోని మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీలు, కోమటిపల్లి సబ్ సెంటర్‌ను డీఎంహెచ్‌వో అప్పయ్య శనివారం తనిఖీ చేశారు. ఆయా సెంటర్లలో హాజరు పట్టికలు పరిశీలించారు. నేషనల్ ప్రోగ్రాం రిజిస్టర్లను తనిఖీ చేశారు. పాము, తేలు కాటు మందులు, మలేరియా పరీక్ష కిట్ల నిల్వలను పరిశీలించారు. అవసరమైన మందులను వెంటనే తెప్పించుకోవాలని వైద్యులను ఆదేశించారు. పిల్లలకు టీకాలు తప్పకుండా ఇప్పించాలన్నారు. మల్లూరు లక్ష్మీ నర్సింహస్వామి జాతర సందర్భంగా గుట్టపై వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బీపీ, షుగర్, ఇమ్యునైజేషన్, సీజనల్ వ్యాధులపై సమీక్షించారు. కార్యక్రమంలో వైద్యులు నిఖిల్, వేణు, వైశాలి, సూపర్‌వైజర్లు గంగమ్మ, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రైతులు జాగ్రత్తగా ఉండాలి

కన్నాయిగూడెం, మే 18 : మండలంలోని ఓడీసీఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఏఈవో కల్యాణి పరిశీలించారు. రానున్న రెండు రోజులు అధికంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ నుంచి ప్రకటన వెలువడిన నేపథ్యంలో రైతులు జాగ్రత్తగా ఉండాలని, టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకొని ధాన్యం తడవకుండా కాపాడుకోవాలన్నారు. రైతులకు కావాల్సిన టార్పాలిన్లను ఏర్పాటు చేయాలని కొనుగోలు సెంటర్ నిర్వాహకుడికి సూచించారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని చిత్తుగా ఓడించాలి

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి చింతపండు నవీన్

భూపాలపల్లి రూరల్, మే 18 : నిరుద్యోగులను పెంచుతూ, రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని చిత్తుగా ఓడించాలని నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చింతపండు నవీన్ అన్నారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తుందన్నారు. సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కాంగ్రెస్ నాయకులు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులతో మాట్లాడుతున్న జడ్జి కన్నయ్యలాల్

కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

ములుగు రూరల్, మే18 : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు వచ్చే నెల 8న నిర్వహించే లోక్ అదాలత్‌లో న్యాయవాదులు అత్యధిక కేసుల పరిష్కారానికి కృషి చేయాలని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్ కోరారు. జిల్లా కోర్టులో శనివారం న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీపడదగే కేసులల్లో కక్షిదారులకు లోక్ అదాలత్‌పై అవగాహన కల్పించి రాజీమార్గం ద్వారా వారి కేసులను పరిష్కరించుకునేలా న్యాయవాదులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి సునీల్‌కుమార్, న్యాయవాదులు మహేందర్, భిక్షపతి, స్వామిదాస్, రాజ్‌కుమార్, ప్రతాప్, సంజీవ్ పాల్గొన్నారు.

జాకారంలో న్యాయ విజ్ఞాన సదస్సు

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాకారం జీపీ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది మేకల మహేందర్ మాట్లాడుతూ కుటుంబ తగాదాలు, రైతుల సాగు చట్టాలు, ఉచిత న్యాయం, పోక్సో చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. న్యాయవాదులు స్వామిదాస్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

గణపురం, మే 18 : అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని గణపురం సీఏసీఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే వానలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేలు పరిహారం అందించాలన్నారు. కష్టపడి పండించిన పంట నీటి పాలవడంతో దిక్కుతోచని స్థితిలో రైతులున్నారని, ప్రభుత్వం వారికి మనోధైర్యం కల్పించాలన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని, రైతుబంధు వేయలేదని, రైతు బీమా, ధాన్యం క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పూర్ణచంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

ఇన్‌చార్జి జడ్పీ సీఈవోగా నరేశ్‌కుమార్

కృష్ణకాలనీ, మే 18 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి జడ్పీ సీఈవోగా డీఆర్డీవో నరేశ్‌కుమార్‌కు కలెక్టర్ భవేశ్‌మిశ్రా అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుత సీఈవో విజయలక్ష్మి ఈ నెల 30 వరకు సెలవుపై వెళ్లడంతో శనివారం నరేశ్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. విజయలక్ష్మి విధుల్లో చేరే వరకు ఆయన సీఈవోగా కొనసాగుతారని కలెక్టర్ పేర్కొన్నారు.

'ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించొద్దు'

గోవిందరావుపేట, మే18 : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించొద్దని ఎస్సై కమలాకర్ అన్నారు. ఇసుక లారీల డ్రైవర్లకు శనివారం ఆయన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. జాతీయ రహదారిపై ఇసుక లారీలు రోడ్డుకు ఇరువైపుల అనుమతి లేకుండా నిలిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధిక లోడ్‌తో రోడ్డు నియమాలు పాటించకుండా వేగంగా వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదన్నారు.

అరుదైన ముద్ర లభ్యం



లభ్యమైన అరుదైన ముద్ర

తాడ్వాయి, మే 18 : మండలంలోని దామెరవాయి గ్రామంలో ఉన్న రాక్షస గుహల సమీపంలోని ఊరచెరువులో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు అరుదైన ముద్ర లభ్యమైంది. చెరువులో మట్టిని తవ్వుతుండగా గ్రామానికి చెందిన కార్తీక్‌కు ఈ ముద్ర లభించగా ఆయన చరిత్ర పరిశోధకుడు రత్నాకర్‌రెడ్డికి అందజేశాడు. ఇది 2500 సంవత్సరాల కాలం నాటిదై ఉండవచ్చునని తెలిపారన్నారు. ఈ ముద్ర ఎరుపు రంగులో ఐదు రేకులతో కూడిన పువ్వు ఆకారంలో గుర్తు ముద్రించబడి ఉందని కార్తీక్ తెలిపారు.

సదరం క్యాంపునకు 119 మంది హాజరు

కృష్ణకాలనీ, మే 18 : భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో శనివారం నిర్వహించిన సదరం క్యాంపునకు 119 మంది హాజరైనట్లు డీఆర్డీవో నరేశ్‌కుమార్ తెలిపారు. 108 మంది మాత్రమే పేర్లు నమోదు చేసుకున్నా 119 మంది వచ్చారని, వారిలో ఆర్థో 55 మంది, వినికిడి లోపం ఉన్నవారు 18, మానసిక దివ్యాంగులు 23, కంటి చూపు లోపం ఉన్న వారు 23 మంది ఉన్నారని, వీరికి సంబంధిత ప్రత్యేక డాక్టర్లతో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డీఆర్డీవో తెలిపారు.

లైసెన్స్‌దారుల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి

రైతులకు సూచనలిస్తున్న ములుగు డీఏవో విజయ్‌చంద్ర

డీఏవో విజయ్‌చంద్ర

ములుగురూరల్, మే 18 : వ్యవసాయ శాఖ మంజూరు చేసిన లైసెన్స్‌లు కలిగిన విత్తన డీలర్ల వద్దనే రైతులు వానకాలం సీజన్‌లలో విత్తనాలను కొనుగోలు చేయాలని డీఏవో విజయ్‌చంద్ర అన్నారు. శనివారం ఆయన ములుగులో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న వడ్లను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వానకాలంలో బాండ్ కల్టివేషన్ ద్వారా విత్తనోత్పత్తి చేసే రైతులు సంబంధిత ప్రైవేటు కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకోవాలని అన్నారు. పంట కాలం ముగిసే వరకు అగ్రిమెంట్‌ను భద్రపర్చుకోవాలని తెలిపారు. కంపెనీ లేబుల్ లేకుండా విడి విత్తనాలను కొనుగోలు చేసి మోసపోవద్దని తెలిపారు. పత్తివిత్తనాలను కూడా తొందర పడి విత్తుకోకుండా సరైన వర్షపాతం నమోదై భూమిలో ఉన్న ఉష్ణోగ్రత తగ్గిన తర్వాత విత్తుకుంటే మొలక శాతం, మొక్క ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి సంతోష్, ఇతర అధికారులు ఉన్నారు.

టీఎస్‌కు బదులు టీజీగా మార్చాలి

కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ ■ భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా

భూపాలపల్లి రూరల్, మే 18 : ప్రభుత్వ రంగ సంస్థలు, పీఎస్‌యూలు, ఏజెన్సీల పేర్లను టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చాలని శనివారం భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రివేషన్‌ను సూచించే టీఎస్ స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసిందని తెలిపారు. ఇక నుంచి టీఎస్ఆర్టీసీ పేరు టీజీఆర్టీసీగా మారుతుందన్నారు. లెటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్స్, పాలసీ పేపర్లు, జీవోల్లో టీజీగా మార్చాలన్నారు. భవిష్యత్‌లో నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాల్లో టీజీని ముద్రించాలని సూచించారు. తీసుకున్న చర్యలపై ఈ నెల 25లోపు అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు.

22 నుంచి అగ్నివీర్ ఉద్యోగాలకు రిజిస్ట్రేషన్లు

కృష్ణకాలనీ, మే 18 : ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో అగ్నివీర్ (సంగీతకారుడు) ఉద్యోగాల కోసం ఈ నెల 22 నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతున్నాయని భూపాలపల్లి జిల్లా యువజన, క్రీడల శాఖాధికారి చిర్ర రఘు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాన్పూర్‌లోని 3, బెంగళూరులోని 7 ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్లలో ఉద్యోగానికి జిల్లాలోని అవివాహిత పురుషులు, స్త్రీలు https://agnipathvayu.cdac.in వెబ్‌సైట్‌లో జూన్ 5 వరకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించే తేదీని తరువాత ప్రకటిస్తారని, తాత్కాలిక అడ్మిట్ కార్డు పొందిన అభ్యర్థులనే అనుమతిస్తారని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

ములుగులో అనధికార విద్యుత్ కోతలు

ములుగు, మే 18 (నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లా కేంద్రంలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అనధికార విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ముందస్తు సమాచారంతో ఉదయం 7గంటల నుంచి 10 వరకు మరమ్మతు పనుల కోసం విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. పోలీస్ స్టేషన్‌లో చెట్లను కొట్టాలని పోలీస్ అధికారులు చెప్పడంతో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4 వరకు సరఫరాను నిలిపివేశారు. ఈ విషయంపై విద్యుత్ అధికారులు స్పందిస్తూ 10గంటల అనంతరం గంట సేపు కరెంట్ సరఫరా చేయగా పీఎస్‌లో పని ఉందని, సరఫరా నిలిపివేయాలని పోలీసులు తెలిపారన్నారు. సాయంత్రం వరకు స్టేషన్‌లో చెట్ల కొమ్మలను కొట్టించారన్నారు. అనధికారిక విద్యుత్ కోతలతో పోలీస్‌స్టేషన్ లైన్ వైపు ఉన్న వ్యాపారులు, విద్యుత్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభం

భూపాలపల్లి రూరల్, మే 18 : భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని శనివారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రధాన దవాఖానలో అన్నదానం, వేసవిలో చలివేంద్రాలు, నిరుపేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పేదల అభ్యున్నతికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తూకంలో మోసాలపై రైతుల ఆందోళన

నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

తూకం పత్రాలను పరిశీలిస్తున్న డీఎం రాఘవేంద్ర

మహదేవపూర్ (కాటారం), మే 18 : కాటారం మండలంలోని అంకుషాపూర్ రైస్ మిల్ ఎదుట కటింగ్ పేరిట తూకంలో మోసం చేస్తున్నారని దామెరకుంట గ్రామానికి చెందిన రైతులు శనివారం ఆందోళన చేపట్టారు. అ